

## చెల్లించుకున్న మొక్కులు

సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గురువారం చారిత్రాత్మకమైన అజ్మీర్‌లోని దర్గాను సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. సంప్రదాయబద్ధంగా చాదర్‌ను సమర్పించారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు మైనారిటీ ప్రముఖులతో పాటు బీఆర్‌ఎస్ పార్టీ మైనార్టీ నేతలు కూడా సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుతో కలిసి అజ్మీర్ పర్యటనలో పాల్గొన్నారు. – సికింద్రాబాద్,ఫిబ్రవరి 22:

### మంత్రి వెంకట్‌రెడ్డి
## క్షమాపణ చెప్పాలి

**తుంగ బాలు**



ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 22: మాజీ సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు డిమాండ్ చేశారు. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌కు ఢిల్లీ గల్లీల్లో పెద్దల కోసం పల్టీలు కొట్టే కోమటిరెడ్డి వంటి వారు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. సాధించిన రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన కేసీఆర్ గురించి మాట్లాడేముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. పదవి కోసం ప్రయత్నాలు చేయడం తప్పుకాదని, కానీ తెలంగాణ జాతిపిత కేసీఆర్‌పై అవాకులు చేయడం సబబు కాదన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదన్నారు.

# పనుల్లో నిర్లక్ష్యం చేస్తే..ప్రజాక్షేత్రంలోకి..

**గతంలోనే టెండర్లు పూర్తయినా**

**ప్రారంభం కాని పనులు**

**పార్కులను అభివృద్ధి చేసి చూపిస్తాం**

**ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్**



అధికారులతో కలిసి పార్కులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తలసాని

అమీర్‌పేట్/బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 22 : గత ప్రభుత్వ హయాంలో సనత్‌నగర్ అభివృద్ధికి పెద్దపీట వేశామని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. అప్పట్లో ఎన్నికల కోడ్ కారణంగా అభివృద్ధి పనులు చేపట్టలేని పరిస్థితి తలెత్తిందన్నారు. అయితే ఎన్నికలకు ముందే టెండర్ పనులు కూడా పూర్తయిన ఈ పనులకు ఇప్పటికైనా చేపట్టాల్సిన ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంపై ప్రజల్లో అసహనం వ్యక్తమవుతున్నది. టెండర్ ప్రాసెస్ పూర్తయిన పనులు నెల రోజుల్లో ప్రారంభం కాకపోతే తదుపరి కార్యాచరణలో భాగంగా ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చే కార్యక్రమాలు చేపడుతామని స్పష్టం చేశారు. గురువారం సనత్‌నగర్ బస్టాండ్ సమీపంలోని పార్కులను కార్పొరేటర్ కొలను లక్ష్మీరెడ్డి, జీహెచ్‌ఎంసీ ఈఈ ఇందిర, డీఈ మోహన్, జలమండలి జీఎం హరిశంకర్, ఎలక్ట్రికల్ డీఈ అమర్‌నాథ్‌లతో కలిసి సందర్శించారు. పార్కుల అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో సందర్శకులతో కళకళలాడాల్సిన పరిసరాలు మందుబాబులకు అడ్డాలుగా మారుతున్నాయన్నారు.నియోజకవర్గంగా సనత్‌నగర్ ఏర్పడిన నాటి నుంచి చోటు చేసుకోని అభివృద్ధిని బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చేసి చూపించామన్నారు. స్థానిక పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

### పాఠశాల నిర్మాణానికి అదనపు
## నిధులు మంజూరు చేయండి

భోలక్‌పూర్‌లోని మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్మాణంలో ఉన్న నూతన భవనానికి అదనపు నిధులు మంజూరు చేయాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసానిని శ్రీనివాస్ యాదవ్‌ను ఉన్నత పాఠశాల సాధన కమిటీ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు కమిటీ కన్వీనర్ ఈ.చంద్రశేఖర్, కో–కన్వీనర్లు వీజే.శేషగిరిరావు, బి.నర్సింగ్‌రావు, పాఠశాల హెచ్‌ఎం మల్లికార్జున్‌రెడ్డిలు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన నిధులు సరిపోవడం లేదని అందుకనుగుణంగా మరో రూ.65 లక్షలు అవసరముంటుందన్నారు. అందుకు తలసాని శ్రీనివాస్ యాదవ్ సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరగా నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు.



# ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయొద్దు



అధికారులతో కలిసి చెత్త వేస్తున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ హేమ తదితరులు

సికింద్రాబాద్,ఫిబ్రవరి 22: ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ అన్నారు. మేడిబావి డేడ్ లాక్ బిల్డింగ్ వద్ద స్థానికులు చెత్త వేస్తున్నారని పలువురు కార్పొరేటర్‌కు ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు గురువారం సామల హేమ సంబంధిత అధికారితో కలిసి ఆప్రాంతాల్లో పర్యటించారు.అక్కడ స్థానికులతో పాటు పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. ప్రతి ఇంటికెళ్లి చెత్త సేకరించాలని ఎవరైనా ఇవ్వని వారు దురుసుగా ప్రవర్తించే వారు ఉంటే నోట్ చేసుకుని తమకు కాని ,అధికారుల దృష్టికి గాని తీసుకురావాలని వారికి సూచించారు. అదే విధంగా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అవసరమైతే చెత్త వేసే ప్రాంతాల్లో తమ సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ వెంకట రమణ, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు రాజ సుందర్ పాల్గొన్నారు.



శిబిరంలో ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న బోర్డు మాజీ సభ్యురాలు భాగ్య శ్రీ శ్యామ్‌కుమార్, చిత్రంలో పలువురు వైద్యులు

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

బొల్లారం,ఫిబ్రవరి 22:కంటోన్మెంట్ ఏడో వార్డు తిరుమలగిరిలో మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో జనరల్,ఆర్థో,గైనిక్,దంత,కంటి సంబంధిత రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్స చేయిస్తామని వైద్యులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యురాలు భాగ్యశ్రీ, వైద్యులు శాంతన్,శ్రావణ్ కుమార్,ఉమా దేవి,అనిషా దీప్తి,సూర్య కుమారి,దినేష్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'పౌరగ్రంథాలయాలను బలోపేతం చేయండి'



మంత్రి ఉత్తమ్‌కు వినతిపత్రం అందజేస్తున్న తెలంగాణ గ్రంథాలయ సంఘం ప్రతినిధులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 22: రాష్ట్రంలోని పౌరగ్రంథాలయాలను బలోపేతం చేయాలని తెలంగాణ గ్రంథాలయ సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. గురువారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నూతన పౌర గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. మూడు దశాబ్దాలుగా లైబ్రేరియన్ నియామకం జరగలేదని గుర్తు చేశారు. దీంతో గ్రంథాలయాల నిర్వహణ ఎంతో ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో గ్రంథాలయాలని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రంథాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవికుమార్ చేగోని, సభ్యులు డాక్టర్ లక్‌పతి నాయక్, డాక్టర్ మల్లికార్జున్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి జూపల్లికి..ఆహ్వానం



కంటోన్మెంట్ ఏడో వార్డు తిరుమలగిరి ఫుట్‌బాల్ క్రీడా మైదానంలో జరిగే రెండో కార్డినల్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీల ముగింపు వేడుకలకు రావాలని మంత్రి జూపల్లి కృష్ణారావును ఆయన కార్యాలయంలో గురువారం యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ లూయిస్ అరుల్ రాజ్, ప్రధాన కార్యదర్శి మైఖేల్ అబ్రాహం,మాజీ చైర్మన్ తదితరులు కలిసి ఆహ్వానం అందజేశారు. – బొల్లారం

## రక్తదానం చేసి ప్రాణాలను కాపాడండి



రక్తదానం చేస్తున్న ఆస్పత్రి సిబ్బంది

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 22: అసోసియేషన్ ఆఫ్ రైల్వే నర్సెస్ ఆఫ్ ఇండియా (ఏఆర్‌ఎన్‌ఐ) ఆధ్వర్యంలో లాలాగూడలోని రైల్వే ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయడం విశేషం. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఒకసారి రక్తం దానం చేయడం వలన అత్యవసర పరిస్థితుల్లో ఉన్న నలుగురి ప్రాణాలు కాపాడవచ్చన్నారు. ఆసుపత్రిలోనే ఒక రక్త దాతల గ్రూప్ ఏర్పాటు చేసి, అత్యవసర సమయంలో అన్ని బ్లడ్ గ్రూప్‌లను అందుబాటులో ఉంచేందుకు ఏఆర్‌ఎన్‌ఐ ఆధ్వర్యంలో లాలాగూడ రైల్వే ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నిర్మల, ఏఎన్‌వో అంజలిబాయి, లీలాశివమూర్తి, ఏఆర్‌ఎన్‌ఐ అధ్యక్షురాలు ఆర్ల రేణుక, కార్యదర్శి రాజ్‌కుమార్, అమృత, అనిసెంట్, అజిలాల్, బినోజ్, జుమోన్, దీపక్ పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించండి

రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్‌ను ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు గురువారం కలిసి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ సమస్యల గురించి ఆయనకు వివరించామన్నారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. –ఉస్మానియా యూనివర్సిటీ

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 22 : విద్యతో పాటు నైపుణ్యం పెంపొందించుకుంటే న్యూట్రిషన్ విభాగం విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని పలువురు వక్తలు సూచించారు. బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాల క్లినికల్ న్యూట్రిషన్ విభాగం ఆధ్వర్యంలో గురువారం సైన్స్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యూట్రీవిండ్ హెల్త్ కేర్ వ్యవస్థాపకుడు విశాల్ మావూరి, కళాశాల న్యూట్రిషన్ విభాగం అధ్యక్షురాలు బి.అనూష హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్ట సభల్లో బీసీల వాటా సాధిస్తాం

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 22: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ అన్నారు. గురువారం హిమాయత్‌నగర్‌లోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో బీసీ బిల్లుకు చట్టసభల్లో వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. మార్చి 1 నుంచి మహా పాదయాత్ర చేపడుతామని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని బీసీలు సామాజిక, రాజకీయ, ఉద్యోగ రంగాల్లో ఎదిగేందుకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో బీసీ కులాల లెక్కలు లేకపోవడంతో సగానికి పైగా ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో తీరని అన్యాయం జరుగుతుందన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని కోరారు.

# సమస్యలపై పోరాటం చేస్తుంటే..దాడులా..!



ఏబీవీపీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 22: విద్యార్థుల సమస్యలపై పోరాటం చేయాల్సిన ఏబీవీపీ నాయకులు గుండాల్లా విద్యార్థి నేతలపై దాడులకు పాల్పడుతున్నారని పలువురు విద్యార్థి నాయకులు మండిపడ్డారు. ఏబీవీపీ గుండాల భౌతిక దాడిని ఖండిస్తూ వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మతోన్మాదుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తామని హెచ్చరించారు. జేఎన్‌టీయూ హైదరాబాద్ క్యాంపస్‌లో ప్రజాస్వామ్య, శాంతియుత పద్ధతిలో ఎస్‌ఎఫ్‌ఐ మహాసభను నిర్వహిస్తున్న క్రమంలో విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు ఎస్‌ఎఫ్‌ఐ బృందం వెళ్లిందని చెప్పారు. విద్యార్థులతో మాట్లాడి వస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కార్తీతో ఏబీవీపీ నాయకులు ఘర్షణ పడి, దాడికి పాల్పడ్డారని మండిపడ్డారు. కొంతకాలంగా జేఎన్టీయూలో ఏబీవీపీ నాయకులు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్, పీడీఎస్‌యూ, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు రవినాయక్, నెల్లి సత్య, సుమంత్, మేడి శ్రీను, సాయికిరణ్, కృష్ణ, శ్రీకాంత్, సందీప్, హుస్సేన్, లెనిన్, మన్సూర్, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

## పండ్ల వ్యాపారిని ఢీకొన్న కారు

బొల్లారం, ఫిబ్రవరి 22: ఓ పండ్ల వ్యాపారిని వైద్యుడు కారుతో ఢీకొట్టిన ఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం..అల్వాల్ రాజీవ్ వీకర్ సెక్షన్‌కు చెందిన పాషా(60)పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. చిక్కడపల్లికి చెందిన వైద్యుడు కార్తీక్ ఓ ప్రైవేటు దవాఖానలో న్యూరో ఫిజిషియన్‌గా పనిచేస్తున్నాడు.ఈనెల 14న రాత్రి సమయంలో అల్వాల్‌లోని ఓ స్టీల్ దుకాణం వద్ద పండ్ల వ్యాపారి రోడ్డు దాటుతుండగా.. అల్వాల్ రైతు బజార్ నుంచి తిరుమలగిరి వైపు కారులో వెళ్తున్న వైద్యుడు కారుతో ఢీకొట్టాడు.దీంతో పాషా ఎడమ కాలు విరిగిపోవడంతో పాటు ఛాతీ,తలకు బలమైన గాయాలయ్యాయి.స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునే లోపే వైద్యుడు కార్తీక్ అక్కడినుంచి వెళ్లిపోయాడు.పోలీసుల సమాచారంతో కార్ఖానాలో పోలీసులు అదుపులోకి తీసుకుని కారును స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు పాషా కుమారుడు ఇమ్రాన్ చికిత్స నిమిత్తం స్థానిక దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం అత్తాపూర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం పాషా ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

### ఉచిత వివాహ వేదికను సద్వినియోగం చేసుకోవాలి


కాచిగూడ: యువకులు వరకట్నం తీసుకోకుండా వివాహాలు చేసుకోవాలని విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్రాచారి పిలుపునిచ్చారు. గురువారం కాచిగూడ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. విశ్వకర్మ కమ్యూనిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇబ్రహీంపట్నంలోని మంగళ్‌పల్లి మహమ్మాయిదేవి ఆలయం ప్రాంగణంలో ఉచిత వివాహ పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 98481 99744, 9247737298 నంబర్లలో సంప్రదించాలి.

### 3న పల్స్ పోలియో

జూబ్లీహిల్స్: వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మార్చి 3న పల్స్ పోలియో నిర్వహించేందుకు వైద్యశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం శ్రీరాంనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో 5 ఏండ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని తెలిపారు.

# పూలే కృషి ఈ తరానికి ఆదర్శం

**ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రవీందర్**



పూలే విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, ఇతర అధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 22: విద్య, సామాజిక న్యాయం, సమానత్వం కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు, దార్శనికత చిరస్మరణీయమని ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ రవీందర్ అన్నారు. పూలే కృషి ఈ తరానికి ఆదర్శమని చెప్పారు. ఓయూలోని మహాత్మా జ్యోతిరావు పూలే రీసర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక సాధికారత కోసం పాటుపడిన పూలే ఖ్యాతిని గౌరవించుకోవడంలో ఈ విగ్రహావిష్కరణ మైలురాయిగా నిలుస్తున్నదని అభిప్రాయపడ్డారు. సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో సమగ్ర సాధికారత లక్ష్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి మద్దతుగా నిలుస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ప్రొఫెసర్ రెడ్యానాయక్, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ మంగు, మైనార్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ అజీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.





### 108 చీరల అలంకరణలో
## ఉజ్జయినీ అమ్మవారు

సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయంలో గురువారం కోటి కుంకుమార్చన పూజలు ఘనంగా జరిగాయి. ఈ క్రమంలో 600 మంది మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించారు. దేవాలయంలోని మహంకాళి అమ్మవారిని 108 చీరలతో అలంకరించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి తెలిపారు. – బేగంపేట్ ఫిబ్రవరి 22:

### కరెంట్ కష్టాలు
## లేకుండా చర్యలు

మెహిదీపట్నం, ఫిబ్రవరి 22 : ప్రజలకు వేసవిలో కరెంట్ కష్టాలు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్ డివిజన్ డీఈ శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మెహిదీపట్నం రేతిబౌలిలో ఉన్న ఆసిఫ్‌నగర్ డీఈ కార్యాలయంలో ఏడీలు, ఏఈలు, సిబ్బందితో డీఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యుత్ సరఫరాపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏడీలు వెంకటేశ్వర్లు, మల్లేశ్, నరసింహారెడ్డి, ఏఈలు పాల్గొన్నారు.

## ప్రజాసేవ కార్యాలయం ప్రారంభం

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 22: సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మెట్టుగూడ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఎం. చంద్రశేఖర్‌రావు (ఎమ్‌సీఆర్) ప్రజా సేవ కార్యాలయాన్ని బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు ఇటువంటి కార్యాలయం ప్రారంభించిన చంద్రశేఖర్‌రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభించిన బీజేపీ నేతలను సన్మానిస్తున్న ఎంసీఆర్

**IN THE HON'BLE COURT OF HON'BLE XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: SECUNDERABAD**
**O.S.NO. 124 OF 2024**

BETWEEN:
Smt.CHITTINENI SAMATHA and another ... Plaintiffs
And
The Tahsildar, Trimulgherry and another. ... Defendants
To
**All Concerned**
Please take notice that the Plaintiffs filed the above said suit in O.S.No. 124 of 2024 before the Hon'ble XI Junior Civil Judge, City Civil Court at Secunderabad, for declaration to declare the Plaintiffs are the Legal Heirs of Late Chittineni Parameshwar Rao, who died on 15-11-2016. The Hon'ble Court was pleased to direct the Plaintiffs to issue public notice by way of publication and the Case is posted to 12-03-2024 at 10:30 A.M, for your appearance in person or through your advocate. If any person or any other individual (s) have any claim or objection if whatsoever in nature for the above said suit may appear before the court on the said date and raise objection if any. Otherwise court will record no objection received from any of the parties and pass an appropriate orders. Any claim(s) or objections raised or received there after shall be deemed to have been waived or ignored and such claim(s) are not binding on the Plaintiffs.

//By Order of the Hon'ble Court//
**Sd/- K. SHANKAR,** Advocate
Res: H.No.SCB-07-25-004, Opp Ved Vihar, Agra Sweet House Lane, Subash Nagar Road, Trimulgherry, SECUNDERABAD-15, T.S.
Mob: 9391345588

**PUBLICATION NOTICE**
**IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT:SECUNDERABAD**
**O.S.NO. 91 OF 2024**

**Between:**
**ANIL KUMAR GEORGE D'MELLO S/o LATE. AUGUSTINE. D'MELLO,** Aged about 45 years, Occupation: Private Employee, R/o H.no: 10-4-C/699, Lohiya Nagar, East Maredpally, Secunderabad. **...Plaintiff**
**AND**
**1)THE TAHSILDAR,** Maredpally Mandal, Secunderabad.
**2)ALL CONCERNED .... Defendants**
**To,**
**ALL CONCERNED.**
**NOTICE**
The above named Plaintiff have filed the above suit to declare him as only legal heirs of the **Smt. G Vasantha Kumari who died on 14-11-2023** in Gandhi Hospital, during the life time of **Late. Smt. G Vasantha Kumari,** she got two residential Houses, 1) Entire Ground Floor of House Bearing Muncipal Number: 10-4-C/699.(PTI No:1181008477) on Plot No: 21/GF admeasuring 342 sft, together with undivided share of land 19 Sq.Yards or 15.88 Sq.Meters, situated at Lohiya Nagar, Addagutta, East Maredpally,Secunderabad, Telangana. 2) Flat bearing No:202, on the Second Floor of RUTH NILAYAM, Muncipal H.No: 13-182/S-202,(PTI NO: 1170403338), Premises on H.No:13-182 & H. No.13-133, on plot Nos. 25& 24 Part, in Survey Nos.895/1.895/2,896& 897 i.e., Suit schedule property. The said case stands posted to **14-03-2024** at 10-30 A.M. If anybody has got any objection for grant of the above relief in favour of the said Plaintiff, they may file their objections before the Hon'ble **XI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT SECUNDERABAD** on the said date. Otherwise, the matter will be heard and decided as per the Procedure.

**//By Order//**
**Sd/-Sri. BRENDON G ROSS**
Advocate for the Plaintiffs
H.No.1-8-111,PG ROAD, Secunderabad-3.

**NOTICE REGARDING LOSS OF SHARE CERTIFICATES**
held individually in the names of Mr. Guddeti Surya Sankara Reddy and Ms. Guddeti Adilakshmi Devi.

Notice is hereby given that the Certificate(s) for the under mentioned Equity Shares of Ananthagiri Industries Private Limited, having Registered Office at Plot No. 227, Kartikeya Towers, 4th Floor, S.Y No: 44/1, Mathrusree Nagar, Miyapur, Hyderabad-500049, Telangana, India, **("Company")** have been lost / misplaced and the holder(s) of the said Equity Shares have applied to the Company to issue respective duplicate Share Certificate(s).

Any person who has a claim in respect of the said Shares should lodge the same with the Company at its Registered Office within 21 (twenty-one) days from this date else the Company will proceed to issue duplicate certificate(s) to the below mentioned applicants without any further intimation.

| Folio No. | Name of the Shareholder | No. of Shares | Distinctive Number | | Certificate Numbers |
|---|---|---|---|---|---|
| | | | From | To | |
| 3 | Mr. Guddeti Surya Sankara Reddy | 1,50,000 | 10001 | 1,60,000 | 3 |
| 4 | Ms.Guddeti Adilakshmi Devi | 1,50,000 | 160001 | 3,10,000 | 4 |

Sd/-
**Guddeti Surya Sankara Reddy**
**Shareholder of Company**

Sd/-
**Guddeti Adilakshmi Devi**
**Shareholder of Company**

Date:22-02-2024, Place:Hyderabad